

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

గురువారం 18 డిసెంబర్ 2025 పేజీలు 8


# అరచేతిలో పల్లె పద్దు

## గ్రామపంచాయతీ నిధుల సమాచారానికి ప్రత్యేక యాప్




**నల్లగొండ ప్రతినిధి, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీలకు అందే ఆర్థిక సంఘం నిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా విడుదలయ్యే నిధులు, పథకాల వారీగా వ్యయం వివరాలను ప్రజల ముంగిట తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం 'మేరీ పంచాయత్' యాప్ అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా అనుమతులు, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగే పనులను అడ్డుకొనేలా చొరవ చూపుతుంది. ఈ యాప్‌లో వారి గ్రామపంచాయతీలోని ప్రతీ లెక్క పక్కాగా పొందుపరిచి ఉండటమే కాకుండా.. పంచాయతీ సమగ్ర సమాచారం తెలుసుకొనే వీలుంది.

**తప్పుడు గణాంకాలు లేకుండా..**

గ్రామపంచాయతీకి అందిన నిధులు, వాటితో చేపట్టిన పనుల వివరాలు.. వార్డుల వారీగా ఫొటోలతో జత చేసి అధికారులు యాప్‌లో విధిగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఆర్థిక సంఘం ఎన్ని నిధులు విడుదల చేసింది. ఇంకా రావాల్సినవి ఎన్ని.. వివరాలు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవచ్చు. దీంతో పాలకవర్గాలు సైతం (మిగతా వార్త 2వ పేజీలో)

## తాటి కోల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ మండలం, తాటికొల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ కోసం చేసిన ఏర్పాట్లు, బ్యారికేడింగ్,ఓటింగ్ కంపార్ట్మెంట్లు, హెల్ప్ డెస్క్,ఫస్ట్ ఎయిడ్, తదితర ఏర్పాట్లు పరిశీలించి అప్పటివరకు పోలైన ఓట్లు,పోలింగ్ శాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలింగ్ ముగిసిన వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు ఎట్టి పరిస్థితులలో ఓట్ల లెక్కింపు ప్రారంభం కావాలని ,ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ముందే సమాచారం ఇచ్చారా ? అని ఆర్ ఓ ను అడిగి తెలుసుకున్నారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న అన్ని కౌంటింగ్ కేంద్రాల పరిధిలో నిర్దేశించిన సమయం ప్రకారం మధ్యాహ్నం 2 గంటలకు ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కావాలని, సాయంత్రం 5 లేదా 6 గంటల లోపు అన్నిచోట్ల కౌంటింగ్ పూర్తి చేసి ఫలితాలను ప్రకటించాలని డిపిఓ ను ఆదేశించారు. ఫలితాల ప్రకటనలో జాప్యం చేయవద్దని ఆర్ ఓ లకుతెలిపారు .సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎన్నికల విధులు నిర్వహించే వారు తప్ప ఇతరులెవ్వరిని అనుమతించవద్దని చెప్పారు.కౌంటింగ్,ఫలితాల వెల్లడి,అవసరమైతే రీకౌంటింగ్ నిర్ణయం పూర్తిగా స్టేజ్- 2 (మిగతా వార్త 2వ పేజీలో)

## వెబ్ కాస్టింగ్ ద్వారా కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు పరిశీలన



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా బుధవారం దేవరకొండ డివిజన్లో నిర్వహించిన ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారి కోర్ర లక్ష్మీ ,జోన్ -6 డి ఐ జి, ఎల్. ఎస్ చౌహాన్ , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు దేవరకొండ సమీపంలోని రోడ్లు, భవనాల అతిథి గృహం లో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు.వెబ్ కాస్టింగ్ ద్వారా కౌంటింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఆర్వోలకు, కౌంటింగ్ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు (మిగతా వార్త 2వ పేజీలో)

# ముగిసిన ఆఖరి పోరు

**పోలింగ్ ప్రశాంతం ..89.25 శాతం ఓటింగ్**

**ఓటు హక్కు వినియోగించుకున్న 1,71, 897మంది ఓటర్లు**

**పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో మూడో విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించారు. మందకోడిగా ప్రారంభమైన పోలింగ్ 9 గంటల తర్వాత ఊపందుకుంది. కాగా జిల్లాలో మూడో విడత ఎన్నికలు నిర్వహించిన 7 మండలాల్లో 89.25% పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ , ఆర్డీవోలు, ఎంపిడివోలు,తాసిల్దారులు ప్రత్యేక అధికారులు పోలింగ్ సరళి,కౌంటింగ్ పరిశీలించారు. ఇదిలా ఉండగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నిర్వహించారు. సమయం ముగిసిన తర్వాత క్యూలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. ఉదయం చలి తీవ్రతతో ఓటర్లు పెద్దగా బయటకు రాలేదు . ఉదయం 9 గంటలకు



పోలింగ్ ఊపందుకుంది .వృద్ధులు దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్ లు ఏర్పాటు చేశారు.

**మహిళలే అధికం..**

పోలింగ్ పరంగా చూస్తే మహిళా ఓటర్ల దే పై చేయిగా నిలిచింది. ఏడు మండలాల్లో మొత్తం ఓటర్లలో పురుషులు 93658, మహిళా ఓటర్లు 98952 ఉన్నారు. కాగా ఓటు హక్కును పురుషులు 83,390, మహిళా ఓటర్లు 88507 మంది ఓటు వేశారు. అదికంగా మహిళా ఓటర్లు తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. (మిగతా వార్త 2వ పేజీలో)

సూర్య



# రూ.8500 కోట్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి



**వలిగొండ, మేజర్ న్యూస్ః** విద్యార్థులకు రావాల్సిన 8500 కోట్ల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్. కృష్ణయ్య, బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ర్యాగ అరుణ్ ల ఆదేశం అనుసారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జినుకల క ృష్ణ డీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్ల నరేందర్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహా లింగం యాదవ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్ల మనీల్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న 8500 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2,50, లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి ఇంజనీరింగ్ ఎంబీఏ ఎంసీఏ చదువుకునే ప్రతి విద్యార్థికి పూర్తి ఫీజు ప్రభుత్వమే భరించాలి సంక్షేమ హాస్టల్లకు సొంతభవనాలు నిర్మించాలి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇవ్వాలి మెస్ చార్జీలు పెంచాలి విద్యార్థులకు ఇస్తా అన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు లేవు గాని ఫోర్త్ సిటీకి మూసి ప్రాజెక్టులకు లక్షల కోట్లు ఎక్కడివి ప్రభుత్వం దగ్గర మెస్సి ఫుట్బాల్ మిస్ వరల్డ్ కు కోట్ల రూపాయలు ఉంటాయి గాని విద్యార్థులకు ఇస్తానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా 100రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల చావులపై పేలాలు ఏరుకుంటుంది ప్రభుత్వం 100 రోజుల్లో రాజీవ్ గాంధీ ఇంద్రగాంధీ విగ్రహాలు తప్ప రాష్ట్ర ప్రజల బ్రతుకులు ఏమి మారలేదు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలి ఈ ప్రభుత్వాన్ని నిరుద్యోగులు జబ్బకు సంచేసుకొని ఊరూరు తిరిగి అధికారంలో తీసుకొస్తే ఈ ప్రభుత్వం నిరుద్యోగులను నిలువున ముంచుతుంది టీఎస్ నుండి టీజీ కి పేర్లు మార్పుకు2700 కోట్లు ఖర్చుపెట్టిన ఈ గొప్ప ప్రభుత్వానికి స్కైవర్లకు ఫ్లైఓవర్లకు మిషన్ భగీరథ మిషన్ కాకతీయలకు లక్షల కోట్లు ఉంటాయి కానీ విద్యార్థులకు ఇస్తానందుకు డబ్బులు లేవని చేతులు దులుపుకుంటుంది ప్రభుత్వం సంక్షేమ హాస్టలకు సొంత భవనాలులేవు ఉన్న అద్దె కొంపలకు బెచ్చులూడి విద్యార్థులు చనిపోయే ప్రమాదం ఉన్న ఈ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుంది ఆర్ క ృష?య్య కొట్లాడి విద్యార్థుల కోసం పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించే విధంగా పెట్టిస్తే ఆ జీవోను ఈ ప్రభుత్వం తుంగలోకి దొరుకుతుంది రాజకీయంగా ఆర్థికంగా విద్యా పరంగా ఎస్సీ ఎస్టీ బీసీలు ఎదవకుండా కుట్ర చేస్తున్నారు ప్రభుత్వం నాయకులు ఇక ఊరుకునే ప్రసక్తే లేదు ఈ ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయాలి పెంచిన ఫీజులన్నీ ప్రభుత్వమే భరించాలి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి జనాభా తమాషా ప్రకారం గా ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలి లేనియెడల పెద్ద ఎత్తున ఎంపీ ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేసి ప్రభుత్వని అట్టుడికిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ సమావేశంలో బోళ్ల ఐలయ్య, ఉదయ్, మచ్చేందర్ చింటూ, మచ్చేస్, శ్రీలత, శ్రీలక్ష్మి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## అరచేతిలో పల్లె పద్దు

(మొదటిపేజీ తరువాయి)

పొరపాట్లకు తావివ్వకుండా ప్రతీ పైసా లెక్క ప్రకారం ఖర్చు చేసే అవకాశముంటుంది. తప్పుడు లెక్కలు చూపితే పౌరులు.. ప్రశ్నించి సమాచారాన్ని రాబట్టి ఉన్నతాధికారులు ఫిర్యాదు చేసి.. తగిన చర్యలు తీసుకొనే అవకాశం ఉంటుంది. గ్రామాభివృద్ధికి అత్యవసరమైన మౌలిక వసతులు సమకూర్చుకొనేందుకు సలహాలు, సూచనలు అందించే అవకాశం ఈ యాప్ ద్వారా పౌరులకు లభిస్తుంది.

**లాగిన్ విధానం...**

ఆండ్రాయిడ్ ఫోన్లో ప్లేస్టోర్లో 'మేరీ పంచాయత్' యాప్ను డౌన్లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. మొదటి పేజీలో పేరు, ఫోన్ నెంబరు వివరాలతో లాగిన్ కావాలి. రాష్ట్రం, జిల్లా, మండలం, గ్రామపంచాయతీ వివరాలు నమోదు చేయా లి. వాటిని ఎంపిక చేసుకొన్న తర్వాత క్లిక్ చేస్తే ఆ పంచాయతీ నిధుల వివరాలు, వార్డుల వారీగా ఖర్చుల వివరాలు, చేపట్టిన పనులు ఫొటోలతో నిక్షిప్తమై ఉంటాయి. గ్రామపంచాయతీ ఆస్తులు, ఆదాయ వివరాలు, పాలక వర్గం, పంచాయతీ కార్యదర్శి, అధికారుల వివరాలు జియో ట్యాగింగ్ ద్వారా నిక్షిప్తమై ఉంటాయి. అభివృద్ధి పనుల ఫొటోలు జీపీఆర్ఎస్ ద్వారా నిక్షిప్తం చేస్తున్నందున చేసిన పనికే తిరిగి నిధులు కేటాయించడం వీలుండక పోగా పనులు పారదర్శకంగా చేపట్టడానికి ఈ యాప్ ఉపకరిస్తుంది.

## తాటి కోల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)



ఆర్ ఓ దేనని అన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఎక్కడైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే పోలీస్ లకు తెలియజేయాలన్నారు.కౌంటింగ్ ప్రక్రియ మొత్తం సి సి టి వి ల పర్యవేక్షణలో చేయాలన్నారు.కౌంటింగ్ సరళిని తనతో పాటు,జిల్లా ఎన్నికల పరిశీలకులు,రాష్ట్ర ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు వెబ్ క్యాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుందన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పీ సీఈవో శ్రీనివాసరావు, దేవరకొండ తహసిల్దార్ ,ఆర్ ఓ లు,ఉన్నారు.

## జాతీయ పెన్షనర్ల దినోత్సవం




**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** జాతీయ పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి చౌరస్తాలో రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో అల్పాహార వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సంకేపల్లి విటల్ రెడ్డి, బన్వరి నర్సయ్య మాట్లాడుతూ పెన్షనర్స్ పితామహుడు డిఎస్ నకారా చేసిన క ృషి వల్ల నేడు పెన్షనర్లు హాయిగా జీవిస్తున్నారని, పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని అది ప్రభుత్వం పెట్టే బిక్ష కాదని చారిత్రాత్మకమైన తీర్పు వెలువడిన రోజు అని అన్నారు. ఈ మధ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షనర్ల వ్యతిరేక విధానాలు తీసుకుంటున్నాయని, వాటిని విడనాడి పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మందడి పద్మా రెడ్డి సారంగుల నర్సయ్య, మండల శాఖ అసోసియేట్ అధ్యక్షులు చెట్టిపల్లి మల్లయ్య, ఉపాధ్యక్షులు సంకేపల్లి సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి కునుసోతు రాములు, ప్రచార కార్యదర్శి కేసిడి రామిరెడ్డి, పందిరి సత్యనారాయణ, పి వై దేవకుమార్, సంకేపల్లి సులోచన తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 91.08 శాతం పోలింగ్



**మోటకొండూర్, మేజర్ న్యూస్ః** మోటకొండూరు మండలంలో మూడో విడత పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి మండలంలో 20 గ్రామ పంచాయతీల గాను రెండు పంచాయతీలు ఏకగ్రీవం. 170 వార్డులకు గాను 20 ఏకగ్రీవం కాగా 18 గ్రామ పంచాయతీలకు 150 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు. మండలంలో 20,901 ఓటర్లకు 19,0 37 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 9230 శాతము పోలింగ్ నమోదు అయ్యింది. మండలంలోని ముత్తిరెడ్డిగూడెంలో గ్రీన్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు ఓటర్లు కలెక్టర్ కు పూల గుచ్చంతో స్వాగతం పలికారు.దిలాల్పూర్ లోని పోలింగ్ కేంద్రాన్ని అదనం కలెక్టర్ భాస్కరరావు సందర్శించారు. మండలంలోని కదిరిన గూడెంలో మాజీ ఎమ్మెల్యే శైల శేఖర్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.అత్యధికంగా కదిరిన గూడెంలో 95.79 శాతము స్వల్పంగా సికింద్రాబాద్ 86% పోలింగ్ నమోదు అయ్యింది.

## ముగిసిన ఆఖరి పోరు
## పోలింగ్, లెక్కింపు సరళి పరిశీలన..

(మొదటిపేజీ తరువాయి)

గరిడేపల్లి ,మఠంపల్లి , పాలకీడు మండల కేంద్రాల్లోని ఉన్నత పాఠశాలలో ఓటింగ్ సరళి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ పరిశీలించారు. హుజూర్నగర్ మండలంలోని వేపల సింగారం పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ నరసింహ పరిశీలించారు.

జిల్లాలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో మండలాల వారీగా పోల్ అయిన వివరాలు శాతం లలో

| | |
|---|---|
| **చింతలపాలెం** | **-82.59%** |
| **గరిడేపల్లి** | **- 87.72 %** |
| **హుజూర్నగర్** | **- 83.18%** |
| **మట్టంపల్లి** | **-88.97%** |
| **మేళ్లచెర్వు** | **- 85.08%** |
| **నేరేడుచర్ల** | **- 86.14%** |
| **పాలకవీడు** | **- 87.60%** |

**జిల్లాలో పోలింగ్ సరాసరి...89.25 %**

## షార్ట్ సర్క్యూట్ తో షాప్ దగ్ధం

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**

షార్ట్ సర్క్యూట్ తో గాలి పంపు షాప్ దగ్ధం అయిన సంఘటన బుధవారము పోచంపల్లి పురపాలక కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే పురపాలక కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో మరాఠి జమాల్ గాలి పంపులో మధ్యాహ్నం మూడు గంటల సమయంలో షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒకసారిగా మంటలు వ్యాపించాయి. షాప్ లో ఉన్న ఎయిర్ కంప్రెసర్ తో పాటు కొత్త టైర్లు, ట్యూబులు సామాగ్రి పూర్తిగా దగ్ధమైంది. వెంటనే స్థానికులు ఫైర్ ఇంజన్ కి కాల్ చేయగా హుటాహుటిన ఫైర్ ఇంజన్ సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పారు.సుమారు రూ. 3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు జమాల్ వాపోయాడు.



## వెబ్ కాస్టింగ్ ద్వారా కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు పరిశీలన

(మొదటిపేజీ తరువాయి)

అందజేశారు. ఈ సందర్భంగా సమస్యాత్మక కౌంటింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి డిఐజి, జిల్లా ఎస్పీ లు ప్రత్యక్షంగా ఆయా కేంద్రాలకు వెళ్లి ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూశారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, ఇతర అధికారులు వీరి వెంట ఉన్నారు.

# కల్వలపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తా

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కల్వలపల్లి నూతన సర్పంచ్ వార్డు సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే



**మునుగోడు,మేజర్ న్యూస్:** కల్వలపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.బుధవారం మండలంలోని కల్వలపల్లి గ్రామం నూతనంగా గెలుపొందిన సర్పంచ్ పగిడిమర్రి కవిత నరసింహాచారీ లు తన వార్డు సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి హైదరాబాదులోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వారిని అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూనని, గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని, కల్వలపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని, ప్రజల నమ్మకాన్ని మరింత బలపర్చేలా సేవలందించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పగిడిమర్రి కవిత నరసింహ చారి, ఉప సర్పంచ్ శివర్ల వీరమల్లు,వార్డు సభ్యులు గంగుల రాములు,వంటెపాక సతీష్, పగిళ్ల విజయ,వంటెపాక సంతోష్, నాయకులు పుట్ట రమణ రెడ్డి,బొల్గురి సాయిలు, బొల్లం సైదులు, వంటెకపాక సైదులు, దాసరి గోవర్ధన్ పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రామపంచాయితీ ఎన్నికలు ప్రశాంతం

## పోలీస్ సిబ్బంది కర్తవ్య దీక్ష, బాధ్యతతో పని చేశారు సమన్వయంతో పని చేసిన అధికారులకు, సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరికీ అభినందనలు ఎస్పి నరసింహ



**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్‌:** సూర్యాపేట జిల్లా పరిధిలో గ్రామపంచాయితీ ఎన్నికలు మూడు విడతలు అత్యంత ప్రశాంతం వాతావరణంలో జరిగాయని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ బుధవారం వెల్లడించారు. ఈనెల 11వ తేదీ నుండి ఈ రోజు వరకు మూడు విడతల్లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రజలు, పోలీస్ అధికారులు, ఇతర శాఖ సిబ్బంది, ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు గాను ఎస్పీ, అదనపు ఎస్పీలు, డిఎస్పీ లు పై స్థాయి పోలీసు అధికారుల నుండి హెూగార్డ్ స్థాయికి అధికారి వరకు మొత్తం 1500 పైగా పోలీసులు విధులు నిర్వహించారన్నారు ఎన్ని కల తేదీలు ఖరారైన నాటి నుండి జిల్లా పరిధిలో పటిష్టంగా ఎన్నికల నిబంధనలను అమలు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా జిల్లా సరిహద్దుల వెంట ఏడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది అని, ప్రజలు ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురి కాకుండా అత్యంత నిఘా ఉంచాం అన్నారు. గ్రామాల్లోను ముమ్మరంగా తనిఖీ నిర్వహించడం ద్వారా నేటి వరకు రు 1.20 లక్షల రూపాయలతో పాటు, 144 కేసుల్లో సుమారు రు 10 లక్షల 53 వేల రూపాయల విలువ గల 1740 లీటర్ల మద్యం పోలీసులు వివిధ ప్రాంతాల్లో స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎన్నిక సందర్భంగా లైసెన్స్ కలిగి వున్న 79 తుపాకులను తాత్కాలిక స్వాధీనం చేసుకోవడంతో పాటు, గతంలో ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన వ్యక్తులు రౌడీ షీటర్లు, అనుమానస్పద వ్యక్తులకు సంబంధించి ముందస్తుగా 429 కేసుల్లో 1488 మందిని బైండోవర్ చేయడం జరిగినది అన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం కోసం పోలీసు సిబ్బంది చలి, పగలు, రాత్రి లెక్క చేయక కర్తవ్యదీక్షతో బాధ్యత పని చేశారు అన్నారు, సిబ్బంది ప్రతిఒక్కరూ కష్టపడి పని చేశారు అని అన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతంగా జరగడంలో ఎంతో కృషి చేశారు, ప్రతిఒక్కరి అభినందిస్తున్నాను అన్నారు.

## హెూరా హెూరీగా సాగిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు

**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలు బుధవారం సాగాయి. ఎన్నికలలో పంతంగి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాకి శ్రీలత సుందర్ 217 ఓట్ల మెజారిటీ, అంకిరెడ్డిగూడెం సుర్వి మల్లేష్ గౌడ్, స్వాములవారి లింగోటం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమిడి ప్రదీప్ జి, నేలపట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంగాపురం వసంత నాగేష్, కుంట్ల గూడెం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అన్యాలపు నరేష్,మందోళ్లగూడెం బిఆర్ఎస్, బిజెపి బలపరిచిన అభ్యర్థి తంగేళ్ల వెంకటేష్, పెద్ద కొండూరు కాంగ్రెస్,సిపిఎం, బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి గుండెబోయిన శిరీష ఇస్తారి, చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ తిగుళ్ల చంద్రయ్య, మసీదు గూడెం కాంగ్రెస్ అభ్యర్థి మర్రి వంశీధర్ రెడ్డి, ధర్మోజి గూడెం జువ్వి నరసింహ, కొయ్యలగూడెం బీజేపీ కైరం కొండ స్వప్న అశోక్, డి నాగారం కాంగ్రెస్ సురుగు గౌరీ శ్రీనివాస్, పీపల్ పహాడ్ కాంగ్రెస్ పులనగారి నాగేశ్వరి అశ్విన్, అల్లాపురం బిఆర్ఎస్, బీజేపీ టేకుల మంజుల రెడ్డి, ఎనగంటి తండా కరంటోత్ రాజు నాయక్,దండు మల్కాపురం బిఆర్ఎస్ గిర్కటి నిరంజన్ గౌడ్, తూప్రాన్ పేట్ బిఆర్ఎస్ బక్కతట్ల రాధిక శ్రీశైలం, ఆరెగూడెం స్వతంత్ర ఎన్నపల్లి ధనలక్ష్మి వెంకటరెడ్డి, గుండ్లబావి బిఆర్ఎస్, బీజేపీ నందగిరి వెంకటేష్ గౌడ్,చింతలగూడెం కాంగ్రెస్ ముస్కూ అంజిరెడ్డి సర్పంచులుగా గెలుపొందారు.

## మహాత్మా గాంధీ పేరు మార్పు ఆలోచనను విరమించుకోవాలి

సూర్యాపేట,మేజర్ న్యూస్‌:



ఎంతోమంది పేద ప్రజలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు లో గల మహాత్మా గాంధీ పేరు ను కేంద్ర ప్రభుత్వం తొలగించడం ఆలోచనను విర మిం చు కోవాలని శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం మంగళ వారంఒక ప్రకటనలో తెలి పారు. బ్రిటిష్ వారిని ప్రారదోలి దేశానికి స్వతంత్రం తెచ్చిన మహనీయుని పేరును కేంద్ర ప్రభు త్వం ఇటీవల ఆ మహాత్మ గాంధీ పేరు లేకుండా మార్పు చేయడం ఆయనను అవమానపరచడమే అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరులో మహాత్మా గాంధీ పేరును యధావిధిగా అదే పేరుతో అమలు చేయాలన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు

**చింతపల్లి, మేజర్ న్యూస్‌:**చింతపల్లి మండల వ్యాప్తంగా 36 గ్రామ పంచాయతీల కాను 4 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కాగా., తక్కలపల్లి గ్రామపంచాయతీలో వార్డు నెంబర్లకు గాను , ఈరోజు బుధవారం 33 గ్రామపంచాయతీలకు ఎలక్షన్లు నిర్వహించినట్లు ఎంపీడీవో .సుజాత తెలిపారు. మొత్తం పోలైన ఓట్లు 38,384, పురుషులు19180, 19204 మహిళలు. 90% పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.

## గోడకొండ్ల గ్రామ సర్పంచ్‌గా వెంకటయ్య



**చింతపల్లి, మేజర్ న్యూస్‌:** చింతపల్లి మండలం గోడకొండ్ల సర్పంచ్ గా బిజెపి ,టిడిపి బలపరిచిన కాశగోని. వెంకటయ్య కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి అంగిరేకుల గోవర్ధన్ పై 837 ఓట్లతో విజయం సాధించారు.ఈసందరరేగా కుటుంబ సభ్యులు, మద్దతు దారులు స్వీట్లు పంచిపెట్టి బాణ సంచా కాల్చారు,. వెంకటయ్య శ్రేయోభిలాషులు, టిడిపి,భాజపా నాయకులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

## ఒక్క ఓటుతో సర్పంచ్ విజయం

చౌటుప్పల్, మేజర్ న్యూస్ :



మండలంలోని అల్లాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బీజేపీ బలపరిచిన అభ్యర్థి టేకుల మంజుల, కాంగ్రెస్ అభ్యర్థి అర్ధ పల్లవిపై కేవలం 1 ఓటుతో విజయం సాధించారు.ఉత్క%శీ%ఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపు సాగింది.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

సిద్దిపేట, మేజర్ న్యూస్‌:

మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు 150గ్రామాల్లో 1182వార్డులకు ప్రశాంతంగా నిర్వహించామని కలెక్టర్ హైమావతి చెప్పారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1వరకు ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. కోహెడ, కొండపాక తదితర మండలాల్లోని ఆయా గ్రామాల్లో ఎన్నికల తీరును కలెక్టర్ హైమావతి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలక్షన్ మోడల్ కోడ్ ఉల్లంఘన కింద ఇప్పటివరకు 350కి పైగా కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. జిల్లాలో స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం గ్రామపంచాయతీ ఎన్నికల గురించి ప్రజల్లో అవగాహన కల్పించామని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు కృషిచేసిన అధికారులకు, ప్రజలకు ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పోలింగ్ స్టేషన్ బయట 100మీటర్లలోపు ఏ ఒక్క వాహనం, జనాలు గుంపులు గుంపులుగా ఉండకుండా పోలీస్ అధికారులు గట్టి బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. ఎవరైన నిబంధనలు ఉల్లంఘిస్తే కేసు నమోదు చేయాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి లంచ్, టీ స్నాక్స్ అన్ని సదుపాయాలు కల్పించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. పోలింగ్ స్టేషన్‌లో బీఎల్ఓల కౌంటర్ 100మీటర్ల బయట ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. పోలింగ్ సెంటర్‌లోకి ఏ ఒక్కరికి ఫోన్ అనుమతి లేదని, అందరినీ చెక్ చేశాకే పోలింగ్ స్టేషన్‌లోకి అనుమతించాలని సిబ్బంది, పోలీస్ అధికారులను ఆదేశించారు.

# కొండమల్లేపల్లి సర్పంచ్‌గా పసునూరి యుగంధర్ రెడ్డి విజయం

## ఉప సర్పంచ్ గా కొడిదల పద్మ వెంకటయ్య ఎన్నిక





**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్:** దేవరకొండ డివిజన్లో కొండమల్లేపల్లి మండల కేంద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పసునూరి యుగేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చెనగోని శివ గౌడ్ పై ఘన విజయం సాధించారు. కొండమల్లేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా పసునూరి యుగేందర్ రెడ్డి గెలుపొందిన వెంటనే గ్రామ పంచాయతీలో 14 వార్డ్ మెంబర్ల గాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వార్డ్ మెంబర్లు 11 మంది గెలుపొందిగా ఇద్దరు కాంగ్రెస్ పార్టీ రెబల్ అభ్యర్థులు గెలుపొందగా ఒక్కరు టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన వార్డు మెంబర్ గెలిచారు. వార్డు మెంబర్లలో నాలుగో వార్డులో గెలిచిన కొడిదల పద్మా వెంకటయ్యను ఉపసర్పంచిగా ఎన్నుకోవడం జరిగినది. వార్డుల్లో గెలుపొందిన వారిలో ఒకటవ వార్డు బూడిద మంజులమల్లేష్ యాదవ్, రెండవ వార్డు ఎలిమినేటి సాయి, మూడో వార్డు ముచ్చర్ల మాధవి కరుణాకర్, నాలుగో వార్డ్ కొణిదల పద్మ వెంకటయ్య, ఐదో వార్డు బత్తుల మమత విజయ్, ఆరవ వార్డు ఊరే నరేష్, ఏడవ వార్డు నజీర్ మౌలానా, 8వ వార్డు గంట మల్లేష్, 9వ వార్డు బొడిగె శంకర్ గౌడ్, పదో వార్డు బిజిలి లింగం, 11వ వార్డు వసుకుల శ్రీను, 12వ వార్డు అందుగుల వెంకటేష్,13వ వార్డు పర్వతం కొండలు,14వ వార్డు వసుకుల బక్కలయ్య, గెలుపొందారు. అనంతరం గెలుపొందిన సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గా ఎన్నికైన కొడిదాల పద్మ వెంకటయ్య, గెలుపొందిన వార్డు మెంబర్లు గ్రామ ప్రజలకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పట్టణంలో వార్డు మెంబర్లతో కలిసి సర్పంచ్ ఆలయంలో అమ్మవారిని దర్శనం చేసుకుని భారీ ర్యాలీ నిర్వహించారు .

## కుక్కడం గ్రంచాయతీ బిఆర్ఎస్ కైవసం
## సర్పంచ్‌గా ఊర.ప్రసన్న రాబర్ట్
## ఉపసర్పంచ్‌గా షేక్. మస్తాన్ అలీ






మిర్యాలగూడ మేజర్ న్యూస్:మిర్యాలగూడ నియోజవర్గం మాడ్గులపల్లి మండలంలోని కుక్కడం గ్రామపంచాయతీలో జరిగిన ఎన్నికలలో 10 వార్డులకు అను బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 6 వార్డులలో విజయం సాధించగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు నాలుగు వార్డులలో గెలుపొందారు. గ్రామపంచాయతీలో 1830 ఓటర్లకు గాను 1786 నంది ఓటర్లు ఎన్నికలలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి విక్టోరియారాణి 777 ఓట్లను సాధించాగ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఊర ప్రసన్న రాబర్ట్ 1009 ఓట్లను సాధించి తన సమీప ప్రత్యర్థి విక్టోరియాపై 232 ఓట్ల ఆదిక్యంతో విజయం సాధించారు. ఈ సందరరేగా సర్పంచ్ ఊర ప్రసన్న రాబర్ట్, ఉప సర్పంచ్ షేక్ మస్తాన్ అలీ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో తమను ఓటు వేసి గెలిపించిన గ్రామపంచాయతీ ప్రజలకు వార్డు సభ్యులకు ప్రతిక్షణం అందుబాటులో ఉండి పనిచేసి గ్రామపంచాయతీ సమగ్రాభివ ృద్ధికి తమ వంతు క ృషి చేస్తామన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన గ్రామ ప్రజలకు వార్డు సభ్యులకు క ృతజ్ఞతలు తెలిపారు.

## బిఎంఎస్‌లో చేరిన రైస్ మిల్ కార్మికులు




**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గం వేములపలి మండలం శెట్టిపాలెం గ్రామపరిధిలోని రైస్ మిల్లులలో పనిచేస్తున్న పలువురు కార్మికులు భారతీయ మజ్దూర్ సంఘం (బిఎంఎస్) జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగపు జంకారెడ్డి , మిర్యాలగూడ డివిజన్ సెక్రటరీ దేవరశెట్టి అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో బి ఎం ఎస్ లో చేరారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ రైస్ మిల్లులలో పని చేస్తున్న కార్మికులను కలిసి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని కార్మికుల సంక్షేమం కోసం బీఎంఎస్ నిరంతరంక ృషి చేస్తుందన్నారు. అనంతరం పలువురు కార్మికులను భారతీయ మజ్దూర్ సంఘంలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. బీఎంఎస్ పోరాటం ప్రతీ కార్మికుని సంక్షేమం కోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌరబోయిన శ్రీను, బంటు నాగరాజు, జూలకంటి సాకేత్ ,నక్క సిద్దు, బంటు మహేష్ , మన్యం ప్రసాద్, ఇ నుకుల నవీన్, జి .చిన్న, ఇరగదిండ్ల భరత్, గుంజే శివ, సిహెచ్ సీతారాములు ,బి శివరాం , ఎన్ శ్రీకాంత్, టి వెంకటనారాయణ, డి. క్రాంతి, ఆర్. సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 90.10 శాతం పోలింగ్ నమోదు

**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూరు మండలంలోని 10 గ్రామ పంచాయతీలలో మూడో విడత బుధవారం జరిగిన సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 90. 10 పోలింగ్ శాతం నమోదైనట్లు ఎంపీడీవో బాలాజీ తెలిపారు. కొన్ని చోట్ల సమయం దాటిన తర్వాత కూడా క్యూలో ఉండడం వల్ల పోలింగ్ నిర్వహించారు. కొన్నిచోట్ల కౌంటిం గ్ ఆలస్యంగా ముగిసింది. పలుచోట్ల హస్తం హవా కొనసాగింది. దాచారం గ్రామంలో 10టికి 10 వార్డు సభ్యుల స్థానాలను కాంగ్రెస్ సభ్యులు కైవసం చేసుకున్నారు. పొడిచెడులో కాంగ్రెస్ పార్టీకి చెందిన వంగాల సత్యానారాయణ వర్గం 8 వార్డులను, సత్యనారాయణ చౌదరి, వెంకటేశ్వర్ల వర్గం రెండు వార్డులను కైవసం చేసుకున్నారు. చాలా చోట్ల బిఆర్ఎస్ పార్టీ గట్టి పోటీ ఇచ్చి ది. పాలడుగు సర్పంచ్ గా అంతటి భగవంతు గౌడ్ (బిఆర్ఎస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి), అనాజిపురం బీసు వెంకటయ్య (కాంగ్రెస్), ముశిపట్ల పైళ్ళ నర్సిరెడ్డి (కాంగ్రెస్), పనకబండ లోతుకుంట రేణుక అనిల్ కుమార్ (బిఆర్ ఎస్), రాగిబావి మెండు శ్రీవాణి చంద్రశేఖర్ రెడ్డి (బిఆర్ఎస్), దాచారం కర్నే జ్యోతివీరేశం (కాంగ్రెస్), సదర్శపురం మునుకుంట్లనీలకంఠం (కాంగ్రెస్ రెబల్), పాటిమట్ల బండరమ విజయ రెడ్డి (కాంగ్రెస్),పొడిచెడు జిట్టసైదులు (కాంగ్రెస్), దత్తప్పగూడెం గుండు యాదగిరి (కాంగ్రెస్) సర్పంచ్ లుగా గెలుపొందారు.

## సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి ఘన విజయం

గుర్రంపోడ్, మేజర్ న్యూస్:



గుర్రంపోడ్ మండలం మండలం పిట్టలగూడెం బుధవారం జరిగిన ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి . ప్రత్యర్థి కుంభం లక్ష్మి ప్రశాంత్ రెడ్డి పై 200 ఓట్లపై మెజార్టీగా గెలుపొందారు. గుర్రంపోడ్ మండలం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మరెడ్డి యాదగిరిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మరెడ్డి లక్ష్మారెడ్డి, వార్డ్ మెంబర్లు ముఖ్య కార్యకర్తలు ప్రజలు సంబరాలు జరుపుకున్నారు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌లకు సన్మానం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నకిరేకల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసిన విజయ సాధించిన సర్పంచ్ వార్డ్ మెంబర్లు నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నార్కట్ పల్లి ఆయన సొంత నివాసంలో మర్యాదగాపూర్వకంగా కలిసి ఆశీర్వాదం టిఆర్ఎస్ సర్పంచులు తీసుకున్నారు. ఈ సందరరేగా నూరాల సర్పంచులు వార్డ్ మెంబర్లు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి మండలం నక్కలపల్లి సర్పంచ్ చీనేటి సత్తయ్య, పల్లెపాడు ఉపసర్పంచ్ గంగుల దిలీప్ రెడ్డి, ఏపీ లింగోటం సర్పంచు పంచ సరోజ వెంకటయ్య, శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నార్కట్ పల్లి మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండల కేంద్రంలో ఉన్న టౌన్ లో పవర్ సప్లై నిలిపివేయ వేయడం గురువారం జరుగుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ చంద్రశేఖర్ పత్రికా విలేకరులు తెలిపారు.

## గుండెబోయిన శారద కిరణ్ కుమార్ ఘన విజయం



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం మండలం చామ్లేడ్ గ్రామంలో బుధవారం జరిగిన ఎలక్షన్ లో గుండెబోయిన శారద కిరణ్ కుమార్ . ప్రత్యర్థి దోటి కవిత చంద్రమౌళిటి పై 75 ఓట్ల మెజార్టీగా గుండబోయిన శారద కిరణ్ కుమార్ గెలుపొందారు .వార్డ్ మెంబర్లు అనుచరులు ముఖ్య కార్యకర్తలు ప్రజలు సంబరాలుజరుపుకున్నారు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**వలిగొండ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన సయ్యద్ సైదులు అనారోగ్యంతో మ ృతి చెందారు మ ృతి చెందిన విషయం తెలుసుకొని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి మ ృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య యాదవ్ ఉప సర్పంచ్ షేక్ సైదులు,బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భీమనబోయిన బిక్షపతి,మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్,మాజీ ఉప సర్పంచ్ విషు? చారి మరియు బిఅర్ఎస్ పార్టీ నాయకులు మచ్చ నవీన్,షేక్ ఫకీర్, కరీం,మొగిలిపాక దుర్గయ్య,షేక్ అజిత్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాలనీలో దొంగతనం



**తిరుమలగిరి మేజర్ న్యూస్:** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గోపాల్ దాస్ రమేష్ ఇంట్లో చొరబడి రెండు లక్షల 30 వేల రూపాయలు, అర తులం బంగారం దొంగి లించినట్లు బాధితులు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన ప్రకారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో బీరువాలో పెట్టిన రెండు లక్షల 30వేల రూపాయలు అర తులం బంగారాన్ని ఇంటి తాళం పగల కొట్టి దొంగిలించారని ఫిర్యాదు చేశారు.బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఉపాధి హామీ పథకాన్ని మార్చే కుట్ర

తిరుమలగిరి, మేజర్ న్యూస్:మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం తేవాలనుకుంటున్న వివి.. జిరామ్.. జి చట్టాన్ని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మీడియా ఇన్చార్జ్ కందుకూరి లక్ష్మయ్య పత్రికా సమావేశంలో మాట్లాడుతూ చట్టబద్ధత హక్కుల ఆధారిత వ్యవస్థను బడ్జెట్ పరిమితిలతో సాధారణ పథకంగా మార్చే కుట్ర జరుగుతుంది. చట్టబద్ధమైన హక్కుల ఆధారిత వ్యవస్థను కేంద్రానికి ఎలాంటి జవాబుదారితనం లేని బడ్జెట్ పరిమితులతో కూడిన ఒక సాధారణ పథకంగా మార్చాలనుకోవడాన్ని ఖండిస్తున్నాం. ఈ బిల్లులోని సెక్షన్ 5( 1) ప్రకారం కేంద్రం ఒకవేళ ఏదైనా ప్రాంతాన్ని గ్రామీణ ప్రాంతంగా నోటిపై చేయకపోతే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి హక్కుగా లభించదు. ప్రస్తుత ఉపాధి హామీ చట్ట స్వభావం మౌలిక లక్ష్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది. వివి.. జిరామ్... జి అనేది గ్యారంటీ లేని ఒక పథకంగా మారనుంది. పేరులో గ్యారెంటీ ఉన్నప్పటికీ ప్రతిపాదిత చట్టంలో నిజమైన హామీ లేదు. ఈ స్కీము ఎక్కడ అమలు అవ్వాలి ఎన్ని నిధులు ఇవ్వాలి ఏ ఏ పనులు చేపట్టాలి వంటి కీలక నిర?యాలను కేంద్రం తీసుకొని ఖర్చును మాత్రం రాష్ట్రాలపై మోపాలనుకుంటుంది. కావున ఉపాధిహామీ పేరును తొలగించడం కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపికి తగదని రాష్ట్రంలోని మేధావులు నాయకులు పేద ప్రజల కోసం గత కొన్ని సంవత్సరాల నుండి ఉపాధి హామీ పేరును ఈరోజు పేరును మార్చాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు ఆనాడు ఉద్యమకారులు విప్లవకారులు సోషలిస్టు నాయకులు ఎంతో మంది పోరాటం చేస్తే ఆనాడు ఉపాధి హామీ పనిని కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు ఈరోజు కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రిమోడీ హోం మంత్రి హమీషా కుట్రలతో కొన్ని రాష్ట్రాల పేద ప్రజలపై భారం మోపడం చట్టరీత్యా నేరంగా ప్రభావితం అవుతుంది కావున ఉపాధి హామీ పేరును మార్చాలని చూస్తే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పై అన్ని పార్టీలతో పోరాటానికి సిద్ధమన్నారు. ప్రభుత్వ సంస్థలైన బిఎస్ఎన్ఎల్. పోస్టల్ ఇంకా పరిశ్రమలు వాటన్నింటినీ ప్రైవేటు పరం చేస్తూ అంబానీ లాంటి వారికి ఆదాని వారి లాంటి వారికి ధారా దత్తం చేస్తూ వారు మూడవ పర్యాయం కూడా దేశంలో బిజెపి పార్టీని తేవడానికి లక్షల కోట్ల డబ్బులను రక్షించి కొన్ని రాష్ట్రాల నాయకులను కొనుగోలు చేసి ఓటు చోరీతో ఎన్నో మిషన్లను తారుమారు చేస్తూ దొంగ ఓట్లతో రాష్ట్రాలను ఏలుతూ అన్ని దేశాలతో సంబంధాలు మెరుగు పరుచుతున్నామని ఇప్పటికీ మన దేశ ప్రధాని 90 దేశాలు తిరిగివచ్చాడు. అయినా మన తెలంగాణకు పార్లమెంటులో నిధులు ఇవ్వకుండా అరకొర నిధులతో ప్రచారం చేస్తూ సంవత్సరాలు గడిచిన నిధులు ఇవ్వకుండా ప్రతిపక్షంలో ఉన్న నాయకులను కేసులలో ఇరికిస్తూ సిబిఐ సిఐడి అంటూ ప్రతిపక్ష నేతలను ఇరుకునపెట్టి ఇబ్బందులు పెడుతున్నారన్నారు. మన తెలంగాణ బిజెపి కేంద్రమంత్రులు రాష్ట్ర నాయకులు ఏ జిల్లాలకు ఎన్ని నిధులు తెచ్చారో గుండె మీద చెయ్యేసి చెప్పాలన్నారు. ఇప్పటికే డిజిటల్ హాజరు ఆధార్ ఆధారిత చెల్లింపులను ప్రవేశపెట్టడం వల్ల ఎందరో కార్మికులు ఉపాధికి దూరమయ్యారని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే కొత్త బిల్లులో ఏకంగా బయోమెట్రిక్ ధ్రువీకరణ జియో.. స్పెషల్ టెక్నాలజీ వాడకాన్ని తప్పనిసరి చేయాలనుకోవడం కార్మికులపై మరింత నిగాపెట్టడమేనని విమర్శిస్తున్నారు ముఖ్యంగా వ్యవసాయ కూలీలకు బయోమెట్రిక్ విధానం తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందని అనేక నివేదికలు స్పష్టం చేశారని సామాజిక ఉద్యమకారులు గుర్తు చేస్తున్నారు.



## ప్రైవేట్ పాఠశాలల బంద్

నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్: పంచాయితీ ఎన్నికలు పురస్కరించుకుని నాగార్జునసాగర్ పరిధిలో ప్రైవేటు పాఠశాలలకు రెండు రోజులు సెలవులు ప్రకటించారు. పంచాయతీ ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బందిని, ఎన్నికల సామాగ్రిని తరలించడానికి ప్రైవేట్ పాఠశాలల బస్సులు వినియోగించడంతో నాగార్జునసాగర్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు సెలవులు ప్రకటించాయి. నాగార్జునసాగర్ టౌన్ పరిధిలోని ప్రభుత్వ మరియు కొన్ని ప్రైవేట్ పాఠశాలలు యధావిధిగా నడుస్తుండగా కొన్ని ప్రైవేటు పాఠశాలలు మాత్రమే సెలవులు ప్రకటించడంతో సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పంచాయితీ ఎన్నికలకు పాఠశాల బస్సులు వినియోగించడంపై సామాజిక కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాగార్జునసాగర్ చుట్టుపక్కల ప్రాంతాలలో పంచాయతీ ఎన్నికలు ముగిసిపోగా దేవరకొండ డివిజన్ పరిధిలో, మరియు కొన్ని ప్రాంతాలలో నిర్వహిస్తున్న మూడవ విడత పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తుండగా, పంచాయతీ ఎన్నికలు లేని నాగార్జునసాగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రైవేట్ పాఠశాల బస్సులు ఎన్నికల విధులకు వినియోగించడం సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విద్యాశాఖ అధికారుల తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఆలయంలో గోదాదేవికి తిరుప్పావై కార్యక్రమం



యాదగిరి కొండ, మేజర్ న్యూస్: యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో ధనుర్మాసోత్సవాలు రెండవ రోజు కన్నుల పండుగగా ఆలయ అర్చకులు నిర్వహించారు. ధనుర్మాసోత్సవాలు జనవరి 14 వ తేదీ వరకు జరగనున్నాయి. ధనుర్మాసం రెండవ రోజులో భాగంగా ప్రధానాలయంలో తెల్లవారిజామున గోదా దేవికి తిరుప్పావై కార్యక్రమం ఆలయ అర్చకులు నిర్వహించారు. వేద మంత్రాలు,మంగళ వాయిద్యాలు,పాశురాల పారనం తో అంగరంగ వైభవంగా తిరుప్పావై కార్యక్రమం చేశారు..తిరుప్పావై కార్యక్రమంలో మహిళ భక్తులు పాల్గొని మంగళ హారతులు ఇచ్చారు. నెల రోజుల పాటు ప్రతి రోజు ఉదయం 4.30 నుండి ఉదయం 5 గంటల వరకు ప్రధానాలయం లో గోదా దేవికి తిరుప్పావై నిర్వహించనున్నారు...అలాగే ధనుర్మాస ఉత్సవాల్లో ముఖ్య ఘట్టమైన గోదా దేవి కల్యాణాన్ని జనవరి 14 వ తేదీన రాత్రి 7 గంటలకు,ఓడి బియ్యం కార్యక్రమాన్ని జనవరి 15 వ తేదీన ఉదయం 11.30 గంటలకు నిర్వహించనున్నారు.

## బీర్ల ను కలసిన నమిల సర్పంచ్ రాజు



రాజపేట,మేజర్ న్యూస్ : మండలంలోని నమిల గ్రామానికి చెందిన నూతన సర్పంచ్ వార్డు సభ్యులు బుధవారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే సర్పంచ్ పులి రాజును, వార్డు సభ్యులను శాలువా తో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలోకార్యకర్తలు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ద్వారా బియ్యం అందజేత



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్: ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన సుర్వంగా మల్లేష్ కుటుంబానికి కింటల్ బియ్యాన్ని అందజేసిన బీర్ల ఫౌండేషన్, యాదగిరిగుట్ట మొదటి మున్సిపల్ చైర్మన్ బుధవారం రోజు యాదగిరిగుట్ట 7వార్డు గుండ్లపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సూర్వంగా మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ఒక క్వింటాల్ బియ్యం అందించిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య, యాదగిరిగుట్ట ఫస్ట్ మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్ యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొసరి భలరాజ్ గౌడ్,కాలకుంట్ల శేఖర్ గౌడ్,గ్యదపాక బల్లర్శయ్య,,గంధమల్ల నరసింహ గౌడ్,, గ్యాదపాక చంద్రయ్య,,సూర్వంగా ఐలయ్య,, సుర్వంగా పాండు,,గ్యాదపాక క్రాంతి గోపి,,సూర్వంగా కృష్ణ?స్వామి,, కొన్నే ముత్యాలు,, కొన్నే లక్ష్మయ్య,, సూర్వంగా స్వామి,, ఇటుకల బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపురం నూతన సర్పంచ్‌కు సన్మానం



వలిగొండ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని నర్సాపురం గ్రామ శాఖ స్థానిక సంస్థల ఎన్నికల సమీక్షా సమావేశం బుధవారం ఒర్సు స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల కార్యదర్శి సిలిగంజి వీరస్వామి పాల్గొని మాట్లాడుతూ నర్సాపురం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా చివరగా బిఆర్ఎస్ కు సంపూర? మద్దతు ప్రకటించి గెలుపుకు కృషి చేసింది. ఈ గ్రామంలో అనేకమైన సమస్యలు ఉన్నందున వాటిని పరిష్కరించాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కావటి మంజుల ఉప్పలయ్యను సన్మానించి అనంతరం గ్రామంలో ఉన్న సమస్యలను నూతన సర్పంచికి వివరించారు సమస్యలు భీమలింగం కాల్వ ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేయాలి బలహీన వర్గాల గృహాల సర్టిఫికెట్లు పంపిణీ చేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎల్లంకి మహేష్,మారోజు నరసింహాచారి, వడ్డేపల్లి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



వలిగొండ, మేజర్ న్యూస్: మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన సయ్యద్ సైదులు బుధవారం అనారోగ్యంతో మరణించారు మృతి చెందిన విషయాన్ని పి వై ఎస్ ఫౌండేషన్ అధినేత పులిపలుపుల రాములు గౌడ్ కు తెలియజేయడంతో వెంటనే ఆయన మృతి చెందిన కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్నిగ్రామ యువకుల ద్వారా వారికి అందజేశారు ఈ కార్యక్రమంలో బజరంగ్ యూత్ సభ్యులు స్నేహ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థికి ఆర్థిక సహాయం



మునుగోడు,మేజర్ న్యూస్: మునుగోడు మండలకేంద్రానికి చెందిన దుబ్బ భాస్కర్ కుమారుడుదుబ్బ సాయి శ్రీ వర్షిత్ 2025 విద్యా సంవత్సరం వృత్తి విద్య కోర్సు (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్)లో 1000/991 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించాడు. విషయం తెలుసుకున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి వీరా భి మాని నల్లగొండ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ద్దెద కృష్ణా? రెడ్డి బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరిక రాంబాబు, నరసింహ లు ద్వారా తన వంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం పంపించారు.బుధవారం విద్యార్థి స్వగృహం మునుగోడు మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీకి చేరుకొని అట్టి ఆర్థిక సహాయంను విద్యార్థికి అందించి శాలువాతో సన్మానించి అభినందించారు. ముందు ముందు కూడా విద్యార్థికి పై చదువులకు ఏ అవసరం వచ్చినా కృష్ణా?రెడ్డి ముందు ఉంటాడని హామీ ఇచ్చారని నాయకులు హామీ ఇచ్చారు.

# ఒక్క ఓటుతో వరించిన అదృష్టం

## ఇస్కబావిగూడెం సర్పంచ్ గా కల్లూరి అనిత ,ఉపసర్పంచ్ గా వల్లపుదాసు సంధ్య





**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా ఈనెల 14న జరిగిన రెండవ విడత గ్రామపంచాయతీ  ఎన్నికలలు హెూరా హెూరీగా కొనసాగాయి. మాడ్గులపల్లి మండలం ఇసుకబావిగూడెం గ్రామపంచా యతీలో హెూరాహెూరీగా జరిగి న ఎన్నికలలో 573 ఓటర్లకు గాను 567 మంది ఓటర్లు తమ ఓటును వినియోగించుకొనుగా కాంగ్రెస్ అభ్యర్థి కల్లూరి అనిత కు అదృష్టం వరించడంతో సమీప బిఆర్ఎస్ అభ్యర్థి తంగేళ్ళ లలిత పై ఒకే ఒక్క ఓటుతో విజయం సాధించారు. గ్రామపంచాయతీలో 8 వార్డుల కు గాను ఒకేఒకవార్డుమాత్రమే కాంగ్రెస్ గెలుపొందగాబిఆర్ ఎస్  పార్టీ కి చెందిన ఏడుగురు వార్డుసభ్యులుగా విజయం సాధించారు .గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ స్థానానికి జరిగిన ఎన్నికలలో ఏడవ వార్డుకు చెందిన బిఆర్ఎస్ సభ్యురాలు వల్లపుదాసు సంధ్యనుఏకగ్రీవం గాఎన్నుకున్నారు.ఈసందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి అనిత, ఉప సర్పంచ్ వల్లపుదాసుసంధ్యా మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. తమను ఆదరించి ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు వార్డు సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆదర్శ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అధికారులు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం ధైర్యపురి తండా గ్రామంలో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆదర్శ పోలింగ్ కేంద్రం. 16 ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోలింగ్  స్టేషన్ ను అధికారులు పరిశీలించారు.  ఎంపీడీవో అండ్ ఎన్నికల అధికారి సుజాత ,డిప్యూటీ ఎమ్మార్వో హర్షద్ మహమ్మద్,ఎంపీఓ .హిందూజా, పంచాయతీ సెక్రెటరీ పద్మ తదితరులున్నారు.

## సర్పంచ్ ఎన్నికల కేంద్రాల పరిశీలన



**చింతపల్లి, మేజర్ న్యూస్:** సాధారణ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంతో పాటు ధైర్యపూరితండా ను ఆర్డీవో. శ్రీదేవి, ఎంపీడీవో సుజాత ,ఎంపీ ఓ హిందుజా ,ఎమ్మార్వో విజయలక్ష్మి తదితరులు పరిశీలించారు.

## సోమేశ్వర ధార్మిక పరిషత్ రూ.10 వేలు ఆర్థిక సహాయం



**మిర్యాలగూడ(మాడ్గులపల్లి), మేజర్ న్యూస్:** అయ్యప్పస్వామి మాలధారణతో ఆధ్యాత్మికచింతనపెంపొందుతుందని సోమేశ్వరధార్మిక పరిషత్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ వెంకటాచారిఅన్నారు. మండలంలోనిచిరుమర్తిగ్రామాని కి చెందిన కన్య స్వాములు కొండ సంపత్, చిత్తలూరి నవీన్, అయ్యప్ప స్వామి మాలధారణ చేసి  ఇరుముడి కట్టుకొని శబరిమలై యాత్రకు వెళుతున్న సందర్భాన్ని పురస్కరించుకొనికన్యస్వాములరవాణాఖర్చులనిమిత్తముచిరుమర్తి శివాలయం అభివృద్ధి కమిటీ శాశ్వతఅధ్యక్షులుగజ్జి.మధుసూదన్-అమృతవల్లి దంపతుల సహకారంతో కన్యస్వాములకు ఒక్కొక్కరికి 5000రూపాయలు చొప్పు న నగదు ఆర్థిక˘సహయం అందజేశారు .ఈసందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూకన్యస్వాములశబరిమలయాత్ర సురక్షితంగా దిగ్విజయంగా కొనసాగి అయ్యప్ప స్వామి ఆశీస్సులు అనుగ్రహం గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## సీత్యతండా సర్పంచ్‌గా రాయరపు ఉమారాణి ఉపసర్పంచ్‌గా రామావత్ సైదానాయక్





**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజవర్గం మాడుగులపల్లి మండలంలోని సిత్యాతండ గ్రామపంచాయతీ కిజరిగినఎన్నికలలు హెూరా హెూరీగా జరిగాయి.గ్రామపంచాయతీ లో 617 ఓటర్లకు గాను601 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.గ్రామపంచాయతీ లో 8 వార్డులకు గాను5 వార్డులుబిఆర్ఎస్,3 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారు.ఉత్కంఠ భరితంగా వేలబడిన ఫలితాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రాయరపు ఉమారాణి సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బొడ్డుపల్లి శంకరమ్మ పై 11 ఓట్ల ఆదిక్యంతో గెలుపొందారు. అనంతరం నిర్వహించిన ఉపసర్పంచ్ ఎన్నికలో గ్రామపంచాయతీ ఆరవ వార్డు బిఆర్ఎస్ పార్టీ కి చెందిన రామావత్ సైదా నాయక్ ను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన  సర్పంచ్ రాయరపు ఉమారాణి, ఉపసర్పంచ్ రామావత్ సైదానాయక్ లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా వార్డు సభ్యులతో కలిసి తమ వంతు కృషి చేస్తామన్నారు. తమను ఆదరించి ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలకు వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుట్టలో పెన్షనర్ల సంఘం సమావేశం



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన పెన్షనర్ల సంఘం యాదగిరిగుట్ట లో బుధవారం పెన్షనర్స్ డే సందర్భంగా సంఘ కార్యాలయం నందు 85 సంవత్సరములు వయసు పూర్తి చేసుకున్న వీరికి కుంతి పురం శేషాచార్యులు, ఇటీవల పదవీ విరమణ పొందిన ప్రధానార్చకులు శ్రీ నల్లందిగల్ లక్ష్మీనరసింహాచార్యులు కు ఘనంగా సన్మానము చేయనైనది. ఈ సమావేశమునకు అధ్యక్షులు వీ నరసింహారావు. కార్యనిర్వాక అధ్యక్షులు కే. బాల్ నర్సయ్య. ఉపాధ్యక్షులు హనుమంతరావు రంగాచారి, ఆంజనేయులు, గౌరవ సలహాదారులు శివకుమార్, చలమాచార్యులు, నరేందర్, గోపాల్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ యాదగిరి, కార్యవర్గ సభ్యులు బలరాం సింగ్, గుంటి యాదగిరి, మల్లారెడ్డి, సత్తయ్య, స్వామి, అంజయ్య, సత్యనారాయణ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## గిరిజన తండాలను అభివృద్ధి చేసేందుకు కృషి



తుర్కపల్లి, మేజర్ న్యూస్: గిరిజన  తండాలను అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేసి,ప్రభుత్వ పరంగా కేటాయించే నిధులను మంజూరు చేసి జిల్లాలోనే అగ్రగామిగా నిలిచేందుకు జేతురాం  తండ గ్రామపంచాయతీని అన్ని విధాలుగా ఆదుకుంటానని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు.బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జేతురం తండా గ్రామపంచాయతీ లో నూతనంగా ఎన్నికైనటువంటి గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ పాలకవర్గం వార్డు సభ్యులు భూక్య శ్రీనివాస్ నాయక్, నునావత్ మంజుల రవి నాయక్, భూక్య నరేందర్ నాయక్, భూక్య బద్రి,బనోత్ విజయ,తన నివాసంలో మర్యాదపూర్వం కలిసి ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు, మీ యొక్క గ్రామ అభివృద్ధికి నా యొక్క పూర్తి సహకారం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి,గ్రామ శాఖ నూనావత్ బాలు నాయక్, మహేందర్ నాయక్, భాస్కర్ నాయక్,నవీన్ నాయక్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



**కోదాడ, మేజర్ న్యూస్:** పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు  రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం  సారధ్యంలో 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. 18 మంది కంటి దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించినారు. వీరికి త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుండి సంబంధించిన పరికరాలను అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు . కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ డిప్యూటీ, డి. ఎం అండ్ హెచ్ ఓ సిబ్బంది డాక్టర్ శైలజ , జగన్మోహన్ , మంగమ్మ  ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన  ఎన్నికలు

గుండాల, **మేజర్ న్యూస్:**  గుండాల మండలంలోని మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి.మూడవ విడతలో భాగంగా మండలంలోని 20 గ్రామాలలో జరిగిన ఎన్నికల్లో 92.83 శాతం పోలింగ్ నమోదయింది.పోలింగ్ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి వరకు నిర్వహించారు.ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారికి ఓటు హక్కును వినియోగించుకునే సదుపాయం కల్పించారు. ఓటర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారు.  గుండాల మండల కేంద్రంలో 87 శాతం, సీతారాంపురం గ్రామంలో  92 శాతం, అనంతారం గ్రామంలో  94శాతం, సుద్దాల గ్రామంలో 94శాతం, వస్తా కొండూరు గ్రామం లో 93 శాతం, వెల్మజాల గ్రామంలో 91శాతం, పెద్ద పాడిశాల గ్రామంలో 92 శాతం,బండ కొత్తపల్లి గ్రామంలో 94 శాతం  పోలింగ్ నమోదైంది. మూడవ విడత ఎన్నికలు జరిగిన గుండాల మండలంలోని మొత్తం మంది ఓటర్లలో 24201 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు పట్టిష్టమైన చర్యలు చేపట్టారు.

## జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కొత్త బిల్లు రద్దు చేయాలి

**ఆలేరు,మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ తీసుకొచ్చిన 2025 కొత్త బిల్లును వెంటనే రద్దు చేయాలని సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు.ఈ బిల్లుకు వ్యతిరేకంగా డిసెంబర్ 19 మరియు 20 తేదీల్లో గ్రామగ్రామాన బిల్లు ప్రతులను దగ్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో జరిగిన పట్టణ,మండల కమిటీల సమావేశం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం%-%2005ను రద్దు చేసే ఉద్దేశంతో వీబీ గ్రామ్ జీ 2025 పేరుతో 197వ బిల్లును తెచ్చిందని ఆరోపించారు.ఈ బిల్లు చట్టమైతే ఉపాధి హామీ చట్టం “తలలేని మొండం”గా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టమే కొనసాగాలి, 2025 బిల్లు వద్దని స్పష్టం చేస్తూ,దేశవ్యాప్తంగా ఉపాధి హామీ కార్మికులు,వ్యవసాయ కూలీలు,పేదలు ఉద్యమాలు చేపట్టాలని ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి




అనురాధ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ.ఇక్బాల్ తో పాటు పట్టణ,మండల నాయకులు మొరిగాడి రమేష్, సూదగాని సత్యరాజయ్య,మొరిగాడి చంద్రశేఖర్,జూకంటి పౌలు,పిక్క గణేష్, వడ్డెమాను బాలరాజు,తాళ్లపల్లి గణేష్,శంకర్,బొప్పిడి యాదగిరి,గనగాని మల్లేశం, కాసుల నరేష్,చౌడబోయిన యాదగిరి,గ్యార భాస్కర్,శాంతా పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ సాయం



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు పట్టణ కేంద్రంలోని 9వ వార్డుకు చెందిన కొవ్వూరు సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మృతుని కుటుంబానికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు,బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు.బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఏ.ఎజాస్ పాల్గొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఇటువంటి కష్టకాలంలో పార్టీ మరియు ఫౌండేషన్ ఎల్లప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎగ్గిడి శ్రీశైలం,మల్‌రెడ్డి వెంకటరెడ్డి, మల్లెల శ్రీకాంత్,దడిగే అనిల్,జెట్ట సిద్దులు,బరిగె శ్రీనివాస్,పాండు,జూకంటి సంపత్,కలకుంట్ల లోకేష్,7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాసుల భాస్కర్,గడ్డమీద సాయినాథ్,మొరిగాడి రాము పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు సన్మానం




**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గ అడవిదేవులపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన,పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ అభ్యర్థికూరాకుల చిన్న రమ్మయ్య బుధవారం ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌ని మర్యాదపూర్వకంగా కలువగా సర్పంచ్‌ని, ఉప సర్పంచ్ వార్డుమెంబర్లను సన్మానించారు.

## ఎమ్మెల్యే ని కలిసిన పెద్దగూడెం సర్పంచ్



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీ ఎన్నికలలో భూధాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామ సర్పంచిగా గెలుపొందిన ఫకీరు లత నర్సిరెడ్డి బుధవారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పకీరు మల్లారెడ్డి, భారత లవ కుమార్,కందాడి యాదిరెడ్డి, ఫకీర్ యధిరెడ్డి, గట్టు రాంరెడ్డి, కాసుల మల్లేష్ గౌడ్, కాసుల బాలరాజ్, కంచర్ల రాజు తదితరులు ఉన్నారు.

## శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురు స్వామి కీర్తి సంజీవ ఆధ్వర్యంలో 14 మంది అయ్యప్ప స్వాములు బుధవారము శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి కట్టుకొని శబరికి బయలుదేరారు. శబరికి బయలుదేరిన వారిలో శ్రీనాథ్ చారి, శ్రవణ్, శ్రీకాంత్, రాజు, మధు, మహేష్, రుత్విక్, మణిదీప్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మూడో విడత ఎన్నికల పోలింగ్



**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 10 గ్రామాలలో జరిగిన మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్,వార్డు సభ్యుల పోలింగ్ బుధవారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభంమై మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరిగింది.ఉదయం నుండే ఓటర్లు ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాగా మండల పరిధిలోని వేపల సింగారం గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కే నరసింహ పరిశీలించారు. మండల వ్యాప్తంగా 9078 మంది పురుషులు, 9501 మంది స్త్రీలు మొత్తం 18, 579 ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## అంబులెన్స్, పెట్రోలింగ్ వాహనాలకు పూజలు




యాదగిరి కొండ, మేజర్ న్యూస్ఃయాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం భక్తుల సౌఖర్యార్థం మెడికోవర్ హాస్పిటల్ వారి సౌజన్యం తో కొండపైన 24/7 అంబులెన్సు బుధవారం రోజు నుండి ఏర్పాటు చేయటమైనది. ఇట్టి అంబులెన్సు వాహన పూజ యందు అనువంశిక ధర్మకర్త, దేవస్థాన అధికారులు, ప్రధాన అర్చకులు, మెడికోవర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. భక్తుల, కార్యనిర్వహణాధికారి నిర్ణయం మేరకు భక్తుల భద్రత నిమిత్తం దేవస్థానంలో పెట్రోలింగ్ వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పెట్రోలింగ్ వాహనం ఎస్పీఎఫ్ సిబ్బందిచే 24 గంటలూ భక్తుల భద్రతార్థం కొండపై, కొండకింద, గోశాల, పాత గుట్ట ప్రాంతాలలో గస్తీ తిరు గుతూ భక్తులకు తగిన రక్షణ కల్పించుటకు బుధవారంనుండి వినియో గంలోకి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా వాహనానికి పూజలు నిర్వ హించడం జరిగినది. ఈ వాహన పూజా కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త, దేవస్థాన అధికారులు, ప్రధానార్చకులు, ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం పేరు మార్చకుండా యధావిధిగా కొనసాగించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో రైతులకు రైతు కూలీలకు100 రోజుల పని దినాలను కల్పించి వలసలను నివారించాలని లక్ష్యంతో తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని మోడీ సర్కార్ మార్చాలనుకోవడంమానుకోవాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని మార్చి ఒక స్కీం కింద తీసుకొని రావడం వలన అనేకమంది పేదలకి అన్యాయం జరుగుతుందని అందులో ఎక్కువగా ఎస్సీలు, ఎస్టీలు గిరిజనులు, బీసీలు వెనుకబడిన తరగతుల వర్గాలు ఉపాధి కోల్పోయి అర్ధాకలితో ఇబ్బందులు పడే పరిస్థితి అవుతుందన్నారు. ఇప్పటికి పథకంలో 60 శాతం మాత్రమే కేంద్ర ప్రభుత్వం భరిస్తూ 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించినప్పటికీ సరైన పద్ధతిలో అమలు జరిగే పరిస్థితి లేదన్నారు . ప్రజా ప్రయోజనాల దృశ్య కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఆయన కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన భూధాన్ పోచంపల్లి మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన ఏపూరి రాజశేఖర్ కుటుంబ సభ్యులకు బుధవారం బిఆర్ఎస్ గ్రామ శాఖ ద్వారా రూ.66,500 ల ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ బండి కృష్ణ , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి , మాజీ ఎంపీటీసీ రాజానారాయణ , నాయకులు గరిసె జంగయ్య , బిజెపి నాయకులు చింతల రామకృష్ణ , మాజీ ఉప సర్పంచ్ మొగిలిపాక పోచయ్య , చింతల తిరుమలేష్ , గడ్డం శెట్టి , సుర్వి రాము ,బోయిని పరమేష్ , గరిసె నరసింహ ,పట్నం గణేష్ ,చింతల హరికృష్ణ ,కాథరాశి మల్లేష్ , గరిసె బాలకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ పేరు తొలగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

**ఆలేరు, మేజర్ న్యూస్:** గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన మహాత్మా గాంధీ పేరును తొలగించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పూర్తిగా తప్పుదారి పట్టినదని ఆలేరు మాజీ జెడ్పిటిసి,యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి తీవ్రంగా ఖండిం చారు.మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహనీయుడని, ఆయన పేరును తొలగించేందుకు కేంద్రంలోని బీజేపీ పాలకులు కుట్రలు చేస్తున్నారని ఆమె ఆరోపిం చారు. దేశవ్యాప్తంగా ప్రజల ఉద్యమాల ఫలితంగా రూపుదిద్దుకున్న ఎంజిఎన్ఆర్ఇజిఎ పథకం ప్రతి చేతికి పని,పనికి పూర్తి వేతనం అనే హామీని తీసుకువచ్చిందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో పని కోరుకునే వారికి చట్టబద్ధమైన హక్కును కల్పించిన ఈ పథకం దేశవ్యాప్తంగా 100 రోజుల ఉపాధిహామీని అందించిందని,వికేంద్రీకృత పాలన ను బలోపేతం చేయడంతో పాటు మహిళలు, భూమిలేని పేదలను శక్తివంతం చేసిం దని పద్మ పేర్కొన్నారు.శ్రమకు గౌరవం కల్పిస్తూ సామాజిక న్యాయాన్ని ముందుకు తీసుకెళ్లిన ఈ చట్టానికి మహాత్మా గాంధీ విలువలతో విడదీయ రాని అను బంధం ఉందన్నారు.మహాత్మా గాంధీ తొలగించా లన్న నిర్ణయం పూర్తిగా భావజాలపరమైనదని ,గాంధీజీ శ్రమ,గౌరవం,పేదల పట్ల ఉన్న అపా రమైననమ్మకానికి ఇదిఅవమానమని పద్మ దుయ్య బట్టారు.ప్రజాకేంద్రిత సంక్షేమ చట్టంతో జాతిపిత కు ఉన్న అనుబంధాన్ని తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మహా త్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని బలహీ నపరచేలా కేంద్ర ప్రభుత్వం బిల్లులు ప్రవేశపెట్ట డం అత్యంత ఆందోళనకరమైన,ఉద్దేశపూర్వక రాజకీయ ప్రయత్నమని ఆమె విమర్శించారు. చరి త్రాత్మకమైన హక్కుల ఆధారిత ప్రజల చట్టాన్ని బలహీనపరచడం ప్రజా వ్యతిరేక చర్యగా పేర్కొ న్నారు.కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ అనాలోచిత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని నీలం పద్మ వెంకటస్వామి డిమాండ్ చేశారు.



## మాజీ మంత్రి తలసానిని కలిసిన నూతన సర్పంచులు



**బీబీనగర్, మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన చిన్నరావులపల్లి సర్పంచ్ కొమిరే శ్రీకాంత్ యాదవ్, జంపల్లి సర్పంచ్ ఎరుపుల మనోహర నాగరాజు,గొల్లగూడెం సర్పంచ్ పర్వతి మాధవికుమార్ లు బుధవారం శ్రీకృష్ణ యాదవ సంఘం మండల అధ్యక్షుడు గండు బస్వయ్య యాదవ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను,జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు నూతన సర్పంచులను అభినందించి యాదవ కుల సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మకు శాపల్లి సర్పంచ్ పూజలు



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి స్ఫూర్తి కాలేజి దగ్గర అశోక్ స్వామి నిర్మాణంచేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం శాపల్లి గ్రామ సర్పంచ్ ఏరుపుల మంజుల స్వామి, ఉప సర్పంచ్ గోలి సాగర్ రెడ్డి,శాపల్లి మాజీ సర్పంచ్ సిద్ధగోని స్వామిగౌడ్,నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలోప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమాలు ఆలయ వ్యవ స్థాపక అధ్యక్షుడు గురిజ అశోక్ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మా శ్రీ ఉత్తరపల్లి నరసింహచార్యులు ఆధ్వర్యంలో శ్రీ గణపతి ఆంజనేయ స్వామిశ్రీ రేణుక ఎల్లమ్మ కాళీ మాత కాశీ విశ్వనాథస్వామి కాళభైరవ స్వాములకు పంచా మృత అభిషేకం నూతన పట్టు వస్త్రాలు అష్టోత్తర శతనామావళి పూజ అనం తరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం శాపల్లి సర్పంచ్ ఏరుపుల మంజుల స్వామి, ఉపసర్పంచ్ గోలి సాగర్ రెడ్డి,మాట్లాడు తూ మేము ఈ దేవా లయం దగ్గరకు వచ్చి అమ్మవారిని దర్శించుకుని నామినేషన్ వేసినాము అను కున్నట్టుగా మేము విజయం సాధించినాము ఈ గుడికి ఎంత కర్చు అయిన మేము గుడి మొత్తానికికలర్ వేపిస్తాము అంతే కాకుండా గుడి అభివృద్ధి కి సహకరిస్తాము అని చేపిన్నారు.ఈకార్యక్రమంలో గురిజ రామ చంద్రుడు గురిజ క్రాంత్రి సంధ్యశివాని ఉపేందరాచారి మహేష్శాపల్లి గ్రామభక్తులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీలో భయ్యన్నకు జాతీయ అవార్డు

**చిట్యాల, మేజర్ న్యూస్:** లంబాడి జీవనశైలి,గ్రామీణ సంస్కృతి సంప్ర దాయా లను ఫోటోగ్రఫీ ద్వారా ప్రతిబింబించినందుకు చిట్యాల పట్టణా నికి చెందిన ప్రముఖ సీని యర్ పాత్రికేయులు ఏళ్ల భయ్యన్న కు జాతీయస్థాయిలోస్పెషల్ చిత్రం లంబాడా అవార్డు లభిం చింది. ప్రముఖ ఫాకల్టీహుస్సేన్ఖాన్ ఆధ్వ ర్యంలో జాతీయ స్థాయి లంబాడి లైఫ్ స్టైల్ ఫోటోగ్రఫీ వర్క్షాప్ ,అ వార్డు కార్యక్ర మం తెలంగాణ రాష్ట్రం లోని ఇల్లందు మండలం రాళ్ళబంద గ్రామంలో డిసెంబర్ 13 నుంచి 15, 2025 వరకు ఘనంగా నిర్వహించ బడింది. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఫోటోగ్రాఫర్లు, కళాకా రులు, సంస్కృతి ప్రేమి కులు ఈ వర్క్షాప్లో పాల్గొని లంబాడి మహిళల జీవి తం, వారి శ్రమ, ఆనరం, సంప్రదాయాలు, గ్రామీణ జీవన విధానాన్ని ఫోటో గ్రఫీ ద్వారా ప్రపం చా నికి పరిచయం చేశారు.ఈ సందర్భంగా లంబాడి జీవనశైలిని ప్రతిబింబించే ఉత్తమ ఫోటోగ్రఫీకి అవార్డులు ప్రదానం చేయగా, ఏళ్ల భయ్యన్న చిత్రాలు ప్రత్యేక గుర్తింపు పొందాయి.ఈ స్పెషల్ చిత్రం లంబాడి అవార్డ్ ఫోటోగ్రఫీ అకా డమీ అఫ్ ఇండియా వ్యవస్థాపకులు తమ్మ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఏళ్ల భయ్యన్న స్వీకరించారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు ఆయనను అభినందించారు. భయ్యన్న కు అవార్డు రావటం పట్ల ఫోటో గ్రాఫర్లు అభినం దించారు. ఈ కార్యక్రమం లో ఫాకల్టీ షేక్ హుస్సేన్, వెంకట్, ఖమ్మం జిల్లా ఫోటోగ్రఫీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్‌ను కలిసిన వెదిరే మేఘారెడ్డి



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి మంగళవారం రాత్రి హైదరాబాద్ లోని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ విన్ ఓవెన్ ను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి బుధవారం మాట్లాడుతూ కమిషనర్ ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేడుకలో పాల్గొని, దేశ ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యేని కలిసిన శివారెడ్డిగూడెం సర్పంచ్



**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామ పంచాయితీ నూతన సర్పంచిగా ఏకగ్రీవమైన బొక్క మల్లారెడ్డి ,ఉప సర్పంచ్ చిలుకల సంతోష్ యాదవ్ వార్డ్ సభ్యులు కందాడి విజయ విష్ణు రెడ్డి ,గంగిరెడ్డి సందీప్ రెడ్డి బుధవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం శాలువాలతో సత్కరించారు .ఈ సందర్భంగా ఆయన నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ ,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, వారాల రామచంద్రారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మేకల రామకృష్ణారెడ్డి ,వారాల నవీన్ రెడ్డి, బొక్క రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ సాయం



**ఆలేరు, మేజర్ న్యూస్:** ఆలేరు పట్టణ కేంద్రంలోని 9వ వార్డుకు చెందిన కొవ్వూరు సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.మృతుని కుటుంబానికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు,బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు.బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంఎ.ఎజాస్ పాల్గొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఇటువంటి కష్టకాలంలో పార్టీ మరియు ఫౌండేషన్ ఎల్లప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎగ్గిడి శ్రీశైలం,మలిరెడ్డివెంకటరెడ్డి,మల్లెల శ్రీకాంత్,దడిగే అనిల్,జెట్ట సిద్దులు,బరిగె శ్రీనివాస్,పాండు,జూకంటి సంపత్,కలకుంట్ల లోకేష్,7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాసుల భాస్కర్,గద్దమీద సాయినాథ్,మొరిగాడి రాము పాల్గొన్నారు.

## వెదిరే విజేందర్ రెడ్డికి ఘన సన్మానం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్ సభ్యులు వెదిరే విజేందర్ రెడ్డి. ఈ నెల 11 న నిర్వహించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో కొంపల్లి గ్రామం ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉపసర్పంచ్గా ఘన విజయం సాధించిన సందర్భంగా బుధవారం 1987-88 కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి సహచర విద్యార్థులం దరూ కలిసి తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా నిర్వహిం చారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు కలిగిన వెదిరే విజయందర్ రెడ్డి ప్రజాసేవ పట్ల అంకితభావంతో ముందుకు సాగుతూ ఈ విజయాన్ని సాధించారని ప్రశంసించారు. గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన లక్ష్యంగా ఆయన చేయబోయే కృషికి తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.అలాగే, రాజకీయ రంగంలో ఇంకా ఉన్నత స్థానాలకు ఎదిగి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుచుకుంటూ ఆదర్శ నాయకుడిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ విజయం ఆయనకు మరిం త బాధ్యతను, పెంపొందించే మైలురాయిగా నిలవాలని ఆకాంక్షిస్తూ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల కృష్ణ, దొంతగోని శ్రీనివా సులు, పాలకూరి శేఖర్,ఎం.శ్రీనివాస శర్మ తదితరులు పాల్గొన్నారు.